గిర్మాజీపేట: ఎన్‌టీఆర్‌నగర్ కాలనీ చుట్టూ చేరిన వరద నీరు

కాశీబుగ్గ : జలమయంగా మారిన ఎస్ఆర్‌నగర్

ఎడతెరిపిలేని వాన

- దుగ్గొండిలో 84.8 మి.మీ వర్షపాతం నమోదు
- 12 మండలాల్లో మోస్తరు వర్షం
- ఇండ్లకే పరిమితమైన ప్రజలు

ఖిలావరంగల్/గిర్మాజీపేట/పోచమ్మమైదాన్/కాశీబుగ్గ, జూలై 21: వరంగల్ జిల్లావ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తున్నది. దుగ్గొండి మండలంలో 84.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే, వరంగల్‌లో 55.6, ఖిలావరంగల్‌లో 54.6, గీసుగొండలో 45.4, నల్లబెల్లిలో 38.2, ఖానాపురం 34.0, వర్ధన్నపేటలో 30.2, నర్సంపేటలో 28.8, సంగెంలో 27.4, పర్వతగిరిలో 22.8, చెన్నారావుపేటలో 22.4, రాయపర్తి, నెక్కొండ మండలాల్లో 16.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. ఖిలావరంగల్‌లోని రాతికోట అగడ్త వర్షం నీటితో నిండుకుండలా మారింది. శివనగర్ వైపు అగడ్త వరద నీరు ప్రవహిస్తోంది. మరో రెండో రోజులు వర్షం కురిస్తే శివనగర్‌లోని లోతట్టు ప్రాంతాలు నీటమునిగే ప్రమాదముంది. శివనగర్ లోతట్టు ప్రాంతాల్లోని నాలాలను బల్దియా సిబ్బంది శుభ్రం చేస్తున్నారు. వరంగల్ 28వ డివిజన్ హంటర్‌రోడ్‌లోని ఎన్‌టీఆర్‌నగర్, సాయినగర్, సంతోషిమాత, బృందావనికాలనీల్లోకి వరదనీరు చేరి జలమయమయ్యాయి. 28వ డివిజన్ సీఎంహెచ్‌వో రాజేశ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రెడ్డి స్థానికులకు సూచనలు చేశారు. వరంగల్ దేశాయిపేట 12వ డివిజన్ యాదవనగర్‌లో కట్టయ్య, కేతమ్మ దంపతుల పెంకుటిల్లు కూలింది. వరంగల్ 14వ డివిజన్‌లోని ఎస్ఆర్‌నగర్, సాయిగణేశ్‌కాలనీ, మధురానగర్‌కాలనీ, లక్ష్మీగణపతికాలనీ, 19వ డివిజన్‌లోని వివేకానందకాలనీ జలమయమయ్యాయి.

వరద ఉధృతితో కుంగిన రోడ్డు

పర్వతగిరి/నల్లబెల్లి/నర్సంపేట/గీసుగొండ/సంగెం: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏడాది క్రితం నిర్మించిన తారురోడ్డు కుంగిపోయింది. చెరువు నీళ్లు పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సమీపంలో తూము ఉంది. పంట కాల్వల నిర్మాణం కోసం ఎక్స్‌కవేటర్ వెళ్లేందుకు ఇటీవల రైతులు రోడ్డు సైడ్ మట్టిని తొలగించారు. దీంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతి పెరిగి రోడ్డు కుంగిపోయి పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. విషయం తెలుసుకున్న తహసీల్దార్ వెంకటస్వామి, ఐబీ డీఈ రాజు, ఏఈ ప్రశాంత్, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శి సరిత రోడ్డును పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఐబీ అధికారులను తహసీల్దార్ ఆదేశించారు. అలాగే, నల్లబెల్లి మండలంలోని మూడుచెక్కలపల్లెలో బానోత్ హరిసింగ్‌నాయక్ పెంకుటిల్లు గోడలు కూలిపోయాయి. ఇదే గ్రామంలోని ఎనిమిదో వార్డులో భారీ వృక్షం నేలవాలడంతో విద్యుత్ మెయిన్ లైన్ వైర్లు తెగిపడ్డాయి. రుద్రగూడెం శివారులోని గుంటూరు మాటు మత్తడి దుంకుతున్నది. రంగాయ చెరువులోకి భారీగా వరదనీరు చేరుతున్నది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి తహసీల్దార్ రాజేశ్ కోరారు. నర్సంపేట మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులు వరి నాట్లు వేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు 21.9 అడుగులకు చేరింది. గీసుగొండ మండలంతోపాటు వరంగల్ 15, 16వ డివిజన్‌లో రెండు రోజులుగా ముసురు పడుతున్నది. సంగెం మండలంలో ముసురుతో వ్యవసాయ పనులకు ఆటంకం ఏర్పడింది. పత్తి, మక్కజొన్న పంటలకు ఊరట లభించిందని రైతులు చెబుతున్నారు.

పర్వతగిరి : కుంగిన రోడ్డును పరిశీలిస్తున్న తహసీల్దార్, ఐబీ అధికారులు

నల్లబెల్లిలో మత్తడి దుంకుతున్న గుంటూరు మాటు

నల్లబెల్లి: మూడుచెక్కలపల్లెలో కూలిన ఇంటి వద్ద బానోత్ హరిసింగ్ కుటుంబ సభ్యులు

ఖిలావరంగల్ శివనగర్‌లో నాలాలను శుభ్రం చేస్తున్న బల్దియా కార్మికులు

నల్లబెల్లి: మూడుచెక్కలపల్లెలో విద్యుత్ వైర్లపై పడిన వృక్షం

చిన్న వడ్డేపల్లి చెరువును సందర్శించిన కలెక్టర్

కాలనీవాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారదాదేవి

పోచమ్మమైదాన్/కరీమాబాద్, జూలై 21: వరంగల్ దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువును కలెక్టర్ సత్య శారదాదేవి అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ నందిరాంనాయక్, తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావుతోపాటు సంబంధిత అధికారులతో కలిసి ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పరిస్థితిపై ఆరా తీశారు. వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని పరిసర కాలనీవాసులకు సూచించారు. ముందు జాగ్రత్తగా గేట్‌వాల్స్ ఎత్తివేయడంతో చెరువు నీళ్లు ఉరకలేస్తూ మత్తడి దుంకాయి. దీంతో గణేశ్ నగర్, శాంతినగర్, పద్మానగర్, ఏకశిలానగర్, టీచర్స్‌కాలనీ నీటిముంపు ప్రమాదం నుంచి బయటపడ్డాయి. అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. చెరువు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే, కలెక్టర్ 32వ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించి, ప్రజలు, బల్దియా సిబ్బందికి సూచనలు చేశారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

కరీమాబాద్, జూలై 21: గౌతమ బుద్ధుడి బోధనలు ఆచరణీయమని బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల్ల అంబేద్కర్ అన్నారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఆదివారం కరీమాబాద్‌లో బుద్ధిస్టు సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుద్ధుడు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నీలం మల్లేశం, కడారి కుమార్, బొమ్మల రాంప్రసాద్, మగ్గిడి సుధాకర్, తరాల సారయ్య, తరాల రవితేజ పాల్గొన్నారు.

గుండ్లపహాడ్ వాసికి డాక్టరేట్

నల్లబెల్లి, జూలై 21: మండలంలోని గుండ్లపహాడ్‌కు చెందిన దాసరి శ్రీనివాస్ డాక్టరేట్ అందుకున్నారు. ఐఐటీ హైదరాబాద్ నుంచి 'సైట్ సెలక్టివ్ ఫంక్షనలైజేషన్' అంశంపై ఆయన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు శ్రీనివాస్ తెలిపారు. తాను చేసిన ఏడు పరిశోధనా పత్రాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రచురితమైనట్లు చెప్పారు. ఐఐటీ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం చేతులమీదుగా శ్రీనివాస్ పట్టా అందుకున్నారు.

పట్టా అందుకుంటున్న దాసరి శ్రీనివాస్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766

CHANGE OF NAME
I, VINJAMURI UMA (Old name), W/o: VAKULABHARANAM SRINIVAS, Resident of H.no: 1-7-495, APHB Colony, Subedari, Hanamkonda, Telangana, 506001. I have changed my name as VAKULABHARANAM UMA, W/o: VAKULABHARANAM SRINIVAS for all purposes.

CHANGE OF NAME
I, CHANDRA SEKHAR KANNA (Old name), S/o: KANNA HARINATH RAO, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA CHANDRA SHEKHAR S/o: KANNA HARINATH RAO for all purposes.

CHANGE OF NAME
I, N NEERAJA (Old name), W/o: KANNA CHANDRA SEKHAR, Resident of H.No: 16-3-766, Ekashila Nagar, Warangal, Telangana, 506002. I have changed my name as KANNA NEERAJA W/o: KANNA CHANDRA SHEKHAR for all purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహిళ చేసిన పోస్టు సోషల్ మీడియాలో చక్కర్లు

ఖిలావరంగల్, జూలై 21: దూపకుంటలో ఓ ప్లాటును చూసేందుకు తాను రాగా.. ఇక్కడ పిల్లలు, యువత సుమారు 60 నుంచి 100 మంది మత్తులో ఉన్నారని, తనను చూసి పారిపోయారని ఆరోపిస్తూ సోషల్ మీడియాలో ఓ మహిళ చేసిన వీడియో పోస్టు ఆదివారం చక్కర్లు కొట్టింది. పోలీసులు ఈ ప్రాంతంపై దృష్టి సారించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. పిల్లలపై తల్లిదండ్రులు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ సమస్యలపై టోల్‌ఫ్రీ నంబర్లు

ఖిలావరంగల్, జూలై 21: భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని రైతులు, వినియోగదారులకు విద్యుత్ సమస్యలు ఏర్పడితే 1912, 18004250028 టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలని ఎన్పీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. లేదా సమీపంలో విద్యుత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి సమాచారం ఇవ్వాలని కోరారు.


వెంకటేశ్వర్‌రావును పరామర్శిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

సంగెం, జూలై 21: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తండ్రి సుబ్బారావు ఇటీవల మృతి చెందగా, ఆదివారం బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి గుంటూరుపల్లికి చేరుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మృతుడి కుటుంబానికి నగదు అందజేస్తున్న మిత్రులు

మిత్రుడి కుటుంబానికి చేయూత

చెన్నారావుపేట,జూలై 21: మండలకేంద్రానికి చెందిన నాయీబ్రాహ్మణ సేవా సంఘం మండల కార్యదర్శి ఎడ్ల రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఇతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో బాల్యమిత్రులు రూ. 23 వేల ఆర్థిక సాయాన్ని ఆదివారం మృతుడి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో చింతకాయల లక్ష్మీనారాయణ, మండల మల్లయ్య, కుసుమ శ్రీనివాస్, హంస సాంబయ్య, రాజన్న, భాస్కర్, ఈశ్వర్, శ్రీనివాస్, రాములు, సంపత్, ఆనందం, లక్ష్మణమూర్తి స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఖిలావరంగల్, జూలై 21: బావిలో దూకి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన బొల్లికుంటలో జరిగింది. స్థానికుల ప్రకారం.. బొల్లికుంటకు చెందిన ఎర్ర వంశీ(28) అనారోగ్యంతో బాధపడుతున్నాడు. హైదరాబాద్‌లోని ఎర్రగడ్డ దవాఖానలో చికిత్స పొందాడు. ఇటీవల బొల్లికుంటకు వచ్చిన వంశీ ఆదివారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.

శాకంబరీ అమ్మవారికి పూజలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

గిర్మాజీపేట: శాకంబరిగా అలంకరిస్తున్న శివకుమార్‌శర్మ

గిర్మాజీపేట/కరీమాబాద్/పోచమ్మమైదాన్/కాశీబుగ్గ, జూలై 21: ఆషాఢ శుద్ధపౌర్ణమి సందర్భంగా వరంగల్ స్టేషన్‌రోడ్ ఆకారపు వారి గుడిలో ప్రధాన అర్చకులు లంకా శివకుమార్‌శర్మ ఆదివారం విశాలాక్షి అన్నపూర్ణాదేవిని వివిధ రకాల కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలందించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్, ట్రస్టీ ఆకారపు హరీశ్-స్వాతి దంపతులు, ఈవో ఎన్.వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు. కరీమాబాద్‌లోని కాశీవిశ్వేశ్వర దేవస్థానం(బొమ్మలగడి)లో అర్చకుడు కాపర్తి శంకర్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. వరంగల్ ములుగురోడ్డులోని వాసవీ మాత ఆలయంలో వాసవీమాతను శాకంబరీగా అలంకరించి పూజలందించారు. కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నపూర్ణేశ్వరిని శాకంబరీగా అలంకరించారు.

కాశీబుగ్గ: శాకంబరి అలంకరణలో అన్నపూర్ణేశ్వరి

గంజాయి విక్రయదారుడి అరెస్ట్

గిర్మాజీపేట, జూలై 21: గంజాయి విక్రయదారుడిని ఆదివారం వెంకట్రామా జంక్షన్‌లో అరెస్ట్ చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. కాశీబుగ్గ తిలక్‌రోడ్ శివాలయం వద్ద నివాసముండే ప్రైవేట్ ఉద్యోగి అయిన బొల్ల శశిధర్ ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం గొడవల కారణంగా 2022 అక్టోబర్‌లో కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నాడు. అప్పటి నుంచి ఏ పని చేయకుండా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శశిధర్‌కు ముజామిల్ అనే వ్యక్తి పరిచయం కాగా, అతడితో కలిసి గంజాయి తాగడం మొదలు పెట్టాడు. అబ్దుల్ అనే మరో వ్యక్తి వద్ద తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి అందులో కొంత ముజామిల్, శశిధర్ సేవించి మిగతా గంజాయిని ప్యాకెట్లుగా మార్చి రైల్వేస్టేషన్, వెంకట్రామా జంక్షన్ వద్ద అమ్ముతూ వచ్చిన డబ్బులతో అవసరాలు తీర్చుకుంటున్నారు. ఈ నెల 15న అబ్దుల్ వద్ద సుమారు అరకిలో గంజాయిని రూ. 5 వేలకు కొనుగోలు చేసి అందులో కొంత భాగాన్ని శశిధర్ వినియోగించుకొని, మిగతా 430 గ్రాముల గంజాయిని పొట్లాలుగా మార్చి కవర్‌లో పెట్టి బైక్‌పై వెంకట్రామా జంక్షన్ వద్ద వేచి ఉన్నాడు. ఈ క్రమంలో ఇంతెజార్‌గంజ్ ఎస్సై వెంకన్న, సిబ్బంది రవీందర్‌రెడ్డి, శివకృష్ణ, ఉపేందర్‌తో పెట్రోలింగ్ చేస్తుండగా శశిధర్ అనుమానాస్పదంగా కనిపించాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్‌కు తరలించిట్లు ఎస్సై చెప్పారు.

రోడ్డుపై నాటు వేస్తున్న తండావాసులు

రోడ్డుపై నాటు వేసి గిరిజనుల నిరసన

రాయపర్తి, జూలై 21: జయరాంతండా(ఎస్) గ్రామ పంచాయతీ పరిధిలోని పలు తండాలవాసులకు సరైన రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు ఆదివారం జయరాంతండాలో స్థానికులు రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి గుగులోత్ అరుణ్‌నాయక్ మాట్లాడుతూ జయరాంతండా(ఎస్) జీపీ పరిధిలోని తండాల్లో చినుకుపడితే రోడ్లు చిత్తడిగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పట్టించుకోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో జయరాంతండా, సుక్యాతండా, శ్రీరామ్‌నగర్‌తండా, ధర్యాతండా ప్రజలు పాల్గొన్నారు.

కేషీట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు

గర్భిణులకు మెరుగైన సేవలు అందించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు

వర్ధన్నపేట, జూలై 21: దవాఖానకు వచ్చే గర్భిణులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. మండలకేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను డాక్టర్ గోపాల్‌రావుతో కలిసి ఆదివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేషీట్లను పరిశీలించి డాక్టర్లకు సూచనలు చేశారు. గర్భిణుల ప్రసూతి అంచనా తేదీని గుర్తించి, వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా చూడాలన్నారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు వహించాలన్నారు. ఆయన వెంట డాక్టర్ భరత్‌కుమార్, డిప్యూటీ డెమో అనిల్‌కుమార్, నర్సింగ్ అధికారి వసుమతి, ఏఎన్ఎం పద్మ పాల్గొన్నారు.

బల్దియాలో బదిలీలు

వరంగల్, జూలై 21 : మహా నగరపాలక సంస్థ కార్యాలయంలో పలు విభాగాల ఉద్యోగులనను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజారోగ్య విభాగంలోని శానిటరీ సూపర్‌వైజర్‌తో పాటు నలుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బదిలీలు అయ్యారు. శానిటరీ సూపర్‌వైజర్ మాదాసి సాంబయ్య ఖమ్మం కార్పొరేషన్‌కు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోల్కొండ శ్రీను, భీమయ్య ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు. కరుణాకర్ మహమూబాబాద్ మున్సిపాలిటీ, సురేశ్‌ను పరకాల మున్సిపాలిటీకి బదిలీ చేశారు. 8 మంది హెల్త్ అసిస్టెంట్లు ఎస్ కిరణ్ (పరకాల), ఈ శ్రీను (నర్సంపేట), రామ శ్రీధర్ (మహబూబాబాద్), ఎల్లస్వామి (ఖమ్మం), గోనెల రవీందర్ (పాల్వంచ), బీ సంపత్ (ఇల్లందు), గద్దల శివకుమార్ (ఇల్లందు), ఎస్ శ్యామ్‌కుమార్ (మునుగోడు) మున్సిపాలిటీలకు బదిలీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ ఇస్రాయిల్ ఖమ్మం కార్పొరేషన్‌కు బదిలీ అయ్యారు.

భూ తగాదాలో ఒకరిపై దాడి

చెన్నారావుపేట, జూలై 20: భూ తగాదాలో ఒకరిపై దాడి జరిగిన ఘటన బోజెర్వులో ఆదివారం జరిగింది. స్థానికల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మద్యబోయిన యాదగిరి, రమేశ్‌కు మధ్య భూమి తగాదా ఉంది. ఇరువురు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వచ్చి విచారణ జరిపిన అనంతరం యాదగిరిపై రమేశ్‌తో పాటు చేరాలు, శ్రీను, అశోక్ కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు యాదగిరి తెలిపారు.

వెయిట్ లిఫ్టింగ్ జనగామ అధ్యక్షుడిగా యాసిఫ్

యాసిఫ్‌కు నియామక పత్రం అందజేస్తున్న శ్రుతి

రాయపర్తి, జూలై 21: వెయిట్ లిఫ్టింగ్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా మండలకేంద్రానికి చెందిన మహ్మద్ యాసిఫ్ పాషాను నియమిస్తూ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రుతి మూకూరి ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రం అందజేశారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

తార(ఫైల్)

పర్వతగిరి, జూలై 21: అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన ఘటన బోటికాడితండాలో జరిగింది. ఎస్సై జీ వెంకన్న కథనం ప్రకారం.. శనివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో తండాకు చెందిన భూక్యా తార(34) నోటి నుంచి నురగలు వచ్చి మృతి చెందింది. అయితే, ఆమె మరణంపై అనుమానం ఉందని మృతురాలి సోదరుడు ధరావత్ భాషా ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. కాగా, తార మృతిపై స్థానికులు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు.

విరాళం అందజేస్తున్న సభ్యులు

ఆలయ నిర్మాణానికి మహిళల విరాళం

చెన్నారావుపేట, జూలై 20: కోనాపురంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామంలోని అంజలి గ్రామైక్య సంఘం సభ్యులు రూ. లక్ష విరాళాన్ని ఆదివారం అందజేశారు. గురుపౌర్ణమి సందర్భంగా నగదును ఆలయ ప్రధాన అర్చకుడు శివకృష్ణాచార్యులుకు అందజేసినట్లు మహిళా సంఘం అధ్యక్షురాలు ఎర్ర మమత తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి దొంగల లక్ష్మి, అనిత, రాజమ్మ, సుమలత, మండల అనిల్, మల్లేశం, రమేశ పాల్గొన్నారు.

తగిన జాగ్రత్తలు పాటించాలి

ఖిలా వరంగల్, జూలై 21: నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నందున సంక్షేమ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి సౌజన్య ఆదేశాలు జారీ చేశారు. ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా హెచ్ఎంలు, హాస్టల్ వార్డెన్లతో ఆదివారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. శిథిలావస్థకు చేరిన గదుల్లో విద్యార్థులకు వసతి కల్పించొద్దని, విద్యార్థులకు వేడివేడిగా ఆహార పదార్థాలు అందించాలని, పాఠశాలల ఆవరణల్లో నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూంకు సమాచారం అందించాలని సూచించారు.

ఆలయాలకు గురుపౌర్ణమి శోభ

- వాడవాడలా ఘనంగా వేడుకలు
- సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఖిలావరంగల్/పోచమ్మమైదాన్/నల్లబెల్లి/పర్వతగిరి/కాశీబుగ్గ/గిర్మాజీపేట/వరంగల్‌చౌరస్తా/రాయపర్తి/వర్ధన్నపేట, జూలై 21: గురు పూర్ణిమ వేడుకలు ఆదివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. దీంతో శైవ ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. సాయిబాబా, దత్తాత్రేయ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అలాగే, నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే, ఆషాఢమాసం పూర్ణమి సందర్భంగా అమ్మవారి ఆయాల్లో.శాకంబరీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను కూరగాయలతో ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు కుంకుమార్చన చేశారు. వరంగల్ శివనగర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీలలితాదేవి, మెట్లబావి ధనం మైసమ్మ ఆలయంలో దేవతామూర్తులను కూరగాయలతో శాకంబరీగా అలంకరించి మహిళలు కుంకుమ పూజ చేశారు. శివనగర్‌లోని సాయిబాబా ఆలయంలో పంచామృత అభిషేకాలు చేశారు. వరంగల్ ములుగురోడ్డులోని సప్తధామంలో శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన గురు పౌర్ణమి వేడుకల్లో తెలంగాణ విజిలెన్స్ కమిషనర్ కేఆర్.నందన్ పాల్గొని, గురువైన కందుకూరి శివానందమూర్తి ప్రపంచవ్యాప్తంగా అందించిన బోధనలను వివరించారు. ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ త్రిపురనేని గోపీచంద్‌తో కలిసి సుపదా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువు రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. అలాగే, దేశాయిపేటలోని షిరిడీ సాయిబాబా మందిరంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య దంపతులు పూజలు చేశారు. కొత్తవాడలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సాయిబాబాకు విశేష పూజలందించారు. వరంగల్‌లోని శృంగేరి శంకరమఠంలో సువర్ణభారతి మహోత్సవాలు నిర్వహించారు. నల్లబెల్లి మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో అర్చకుడు కొత్తపెల్లి జీవన్ ప్రత్యేక పూజలు చేశారు. నర్సంపేటలోని సాయిబాబా ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. పర్వతగిరి మండలం సోమారం జమాల్‌పురంలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో అర్చకుడు వేమునూరి రమణాచారి నేతృత్వంలో ఆలయ నిర్వాహకుడు చందా శ్రీనివాస్ సమక్షంలో అర్చనలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వరంగల్ కాశీబుగ్గలోని శ్రీరంగనాథస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. వరంగల్ 25వ డివిజన్‌లోని శివసాయి మందిరానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తన కుటుంబంతో కలిసి వచ్చి దర్శించుకున్నారు. వరంగల్ కృష్ణకాలనీలోని సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. మండలి అధ్యక్షుడు త్రోవగుండ వెంకటరమణ ఆధ్వర్యంలో 24 గంటల పాటు యజ్ఞాన్ని నిర్వహించారు. రాయపర్తి మండలం మైలారంలోని సాయినాథుడి ఆల